AN INTERNATIONAL ORGANIZATION DEDICATED TO PROTECTING THE RIGHTS OF ALL ANIMALS

PeTA

**For Immediate Release:**
21 February 2017

**Contact:**
Nikunj Sharma +91 9910397382; NikunjS@petaindia.org
Shambhavi Tiwari +91 9167907382; ShambhaviT@petaindia.org

# తాజా వార్త: దేశంలోని ప్రధాన పౌల్ట్రీ కంపెనీలు కోడిపిల్లలను కాల్చుతున్నట్లు, నీటిలో ముంచుతున్నట్లుగా, అణిచివేయడం చేస్తున్నట్లుగా వెల్లడించిన పరిశోధనాత్మక వీడియో.

గుడ్డు మరియు మాంసం పరిశ్రమలో జరుగుతున్న క్రూరమైన పద్ధతుల్లో పెను మార్పులు తీసుకురావలసిందిగా పిలుపు ఇచ్చిన పీటా ఇండియా– శాకాహారానికి అలవాటుపడవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి.

హైదరాబాద్– ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లోని అనేక ప్రముఖ హేచరీలు మరియు ఫారాలు గుడ్డు పరిశ్రమకు పనికిరానివిగా పరిగణించిన లక్షలాది మగ కోడిపిల్లలను, ఇతర అవాంఛిత కోడిపిల్లలను సజీవంగా ఉండగానే నేలలో పూడ్చిపెట్టడం, నీటిలో ముంచడం, కాల్చేయడం, క్రషింగ్ చేయడం, చెత్తబుట్టల్లో పారేయడం, ఇతర జంతువులకు ఆహారంగా వేయడం దుశ్చర్యలకు పాల్పడుతున్నట్లుగా పీపుల్ ఫర్ ద ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ ఎనిమల్స్ (పీటా) ఇండియా కోసం అనామక ఎనిమల్ రైట్స్ కోసం ప్రత్యక్ష సాక్షి నిర్వహించిన పరిశోధనలో వెల్లడైంది.

**పరిశోధనాత్మక వీడియోల యొక్క వివరణాత్మక మరియు వివరణాత్మకం కాని వెర్షన్‌లను మరియు సవివరమైన రిపోర్టును ఇక్కడ చూడండి మరియు డౌన్‌లోడ్ చేసుకోండి. వీడియో ఫుటేజ్ యొక్క వివరణాత్మక వెర్షన్‌ని ఇక్కడ చూడవచ్చు మరియు భిన్న వివరణాత్మకం–కాని వెర్షన్‌ని ఇక్కడ చూడవచ్చు.**

ప్రత్యక్ష సాక్షి ఈ కింది వాటిని డాక్యుమెంటు చేశారు:

- ఇన్‌క్యుబేటర్లలో హ్యాచింగ్ వల్ల కోడిపిల్లల్లో అవయవాలు బయటకు పొడుచుకురావడం లాంటి వికృత రూపాలు కలుగుతున్నాయి
- కోడిపిల్లల లింగభేదాన్ని నిర్ధారించుకునేందుకు కార్మికులు వాటి సున్నితమైన జననాంగాల్లో గట్టిగా ఒత్తుతున్నారు.
- గుడ్డు పరిశ్రమలో సాధారణంగా దగ్గరగా సన్నిహితంగా బంధించడం వల్ల కలిగే నిస్పృహతో కోడిపిల్లలు పరస్పరం పొడుచుకోవడాన్ని నిరోధించేందుకు, మత్తుమందు ఇవ్వకుండానే కోడిపిల్లల యొక్క ముక్కుల్లోని అత్యధిక భాగాన్ని పదునైన బ్లేడుతో కోస్తున్నారు.
- అవాంఛిత కోడిపిల్లలను ప్రాణాలతో ఉండగానే కోడిగుడ్డు పెంకులు మరియు చనిపోయిన పక్షులతో పాటు పెద్ద గ్రైండర్లలో పడేస్తున్నారు.
- తప్పించుకోవడానికి ప్రయత్నిస్తుండగానే నీళ్ళు నిండుగా ఉన్న డబ్బాల్లో వీటిని 30 నిమిషాల సేపు మంచుతున్నారు.
- కొన్నిటిని మంటల్లోకి విసిరేస్తున్నారు మరియు కాలి చనిపోయేలా చేస్తున్నారు.
- ఇతర పిల్లలను అణిచివేయడం చేస్తున్నారు లేదా పెద్ద డ్రమ్ములు లేదా ట్రక్కుల్లో మూకుమ్మడిగా పడేసి ఊపిరాడకుండా చనిపోయేలా చేస్తున్నారు.
- కార్మికులు కోడిపిల్లలను చేపల చెరువులకు రవాణా చేస్తున్నారు, బతికి ఉండగానే చేపలు తినేందుకు వీటిని చెరువుల్లోకి విసిరేస్తున్నారు, ఒకవేళ అవి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తే,తిరిగి నీటిలోకి తరుముతున్నారు.

PEOPLE FOR
THE ETHICAL
TREATMENT
OF ANIMALS

PETA India
PO Box 28260
Juhu, Mumbai
400 049
(22) 4072 7382
(22) 2636 7383 (fa

Info@petaindia.org
PETAIndia.com

**NEWS RELEASE**

Affiliates:
- PETA US
- PETA Foundation (UK)
- PETA Asia
- PETA Germany
- PETA Netherlands

Registered Office:
H-341, Ground Floor
New Rajendra
Nagar, New Delhi
110 066

AN INTERNATIONAL ORGANIZATION DEDICATED TO PROTECTING THE RIGHTS OF ALL ANIMALS

ఈ వేధింపులకు స్పందనగా, శాకాహారానికి మారవలసిందిగా ప్రజలకు పీటా విజ్ఞప్తి చేస్తోంది. కొత్త ఇన్ ఓవో సెక్సింగ్ టెక్నాలజీని పరిశీలించవలసిందిగా ప్రభుత్వానికి మనవి చేసింది. ఈ టెక్నాలజీలో కోడిపిల్లలను పొదగడానికి ముందే లింగనిర్ధారణ చేయవచ్చు తద్వారా మగ కోడిపిల్లలు పెద్ద ఎత్తున చనిపోవడాన్ని నిరోధించవచ్చు. అనారోగ్యకరమైన కోడిపిల్లలకు నొప్పిలేని యుథనాసియా కోసం రాతపూర్వక ప్రమాణాన్ని నెలకొల్పి అమలు చేయాలి, క్రూరమైన పద్ధతుల్లో కోడిపిల్లలను  చంపే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి పీటా విజ్ఞప్తి చేసింది.

"ఖండితమైన కోడిపెట్టలను చిన్న బోనుల్లో ప్యాక్‌చేయడం నుంచి ప్రాణమున్న కోడిపిల్లలను గ్రైండింగ్ చేయడం, నీటిలో ముంచడం మరియు కాల్చేయడం వరకు, గుడ్డు మరియు మాంసం పరిశ్రమలు క్రూరంగా వ్యవహరిస్తున్నాయి", అంటున్నారు పీటా ఇండియా సిఇఒ పూర్వా జోషిపురా. "మన భోజనం కోసం జంతువులు బాధపడకుండా చూసేందుకు మన ముందున్న ఏకైక మార్గం మన శాకాహారానికి మారడమే అన్నది పీటా సందేశం."

వీడియోలో కనిపించినట్లుగా, డైమండ్ గ్రూప్; పౌల్ట్రీం రంగంలో ఇంటింట తెలిసిన మరియు మాంసానికి కోడిపిల్లల పెంపకంలో దేశంలో నంబర్ ఒన్ స్థానం సంపాదించిన  సుగుణ ఫుడ్స్; ఎస్‌హెచ్ గ్రూప్, దీని ఫ్లాగ్‌షిప్ కంపెనీ శ్రీనివాసా హేచరీస్ లిమిటెడ్, దీని వెబ్‌సైట్ ప్రకారం "దీని ఆపరేషన్స్ ప్రాంతంలో పౌల్ట్రీ రంగంలో లేయర్ మార్కెట్‌లో దాదాపు 95% వాటా ఉంది", మరియు ఎస్ఆర్ గ్రూప్, ఇది మాంసం పరిశ్రమకు నెలకు 60,00,000 కోడిపిల్లలను ఉత్పత్తి చేస్తుండగా, దీని బ్రీడర్ ఫామ్ హౌస్‌ల్లో 5,00,000 కోళ్ళు ఉన్నాయి, తదితర కంపెనీలు ఉపయోగిస్తున్న వివిధ సంహారక పద్ధతులను సాక్షి డాక్యుమెంటు చేశారు. వెంకీస్‌గా పిలవబడే వెంకటేశ్వర హేచరీస్ ప్రైవేట్ లిమిటెడ్ అవలంబించే విధానాలను మరియు స్కైలార్క్ గ్రూప్‌కి చెందిన స్కైలార్క్ హేచరీస్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి చేస్తున్న రవాణాలో కోడిపిల్లలను కుక్కుతున్న వైనాన్ని కూడా వీడియో చూపించింది.

మరింత సమాచారం కోసం, దయచేసి **PETAIndia.com** చూడండి.

#


PEOPLE FOR THE ETHICAL TREATMENT OF ANIMALS

PETA India
PO Box 28260
Juhu, Mumbai
400 049
(22) 4072 7382
(22) 2636 7383 (fa

Info@petaindia.org
PETAIndia.com


**NEWS RELEASE**


Affiliates:

- PETA US
- PETA Foundation (UK)
- PETA Asia
- PETA Germany
- PETA Netherlands

Registered Office:
H-341, Ground Floor
New Rajendra
Nagar, New Delhi
110 066